క్లుప్తంగా

నేడు వైఎస్సార్ ఆసరా పంపిణీ

రాజుపాలెం: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నేడు వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీఎం సునీత ఆదివారం తెలిపారు. మండలంలో 722 డ్వాక్రా గ్రూపులకు గాను రూ.5.69 కోట్లు జమచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు హాజరవుతున్నట్లు తెలిపారు. కావున అర్హులైన డ్వాక్రా సభ్యులు హాజరు కావాలని తెలిపారు.

ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్‌గా మోహన్‌రావు



నకరికల్లు: మండలంలోని చేజర్ల గ్రామం ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న గీరా మోహన్‌రావు ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నకరికల్లు మండల అధ్యక్షులు నాగేశ్వరరావు ఆదివారం తెలిపారు. గత 25 సంవత్సరాలుగా ఎస్టీయూలో పనిచేస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు విశేష కృషి చేశారన్నారు. నూతన బాధ్యతలు చేపట్టిన మోహన్‌రావుకు చేజర్ల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మస్తాన్‌వలి, వెంకట్రావు, సుందరరావు, గౌస్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

వైభవంగా వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం



అచ్చంపేట: ఆర్యవైశ్యుల ఆరాధ్యదేవత శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవంలో భాగంగా స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఆదివారం అమ్మవారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళా విభాగం వారు అష్టోత్తర శతనామార్చనలు, భజనల కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థాన కమిటీ అధ్యక్షులు సూరే వెంకట మణికంఠ, కార్యదర్శి అనుముల శేషగిరిరావు, ఉపాధ్యక్షులు సూరే రామలింగస్వామి, కోశాధికారి సూరే వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

వాసవీ మాతకు నూతన వస్త్రాలు పంపిణీ

సత్తెనపల్లి: వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అనుబంధ సంస్థ సత్తెనపల్లి వాసవి క్లబ్ శ్రీనివాస డైమండ్ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి నూతన వస్త్రాలు, పసుపు, కుంకుమ, పూలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ అయినవోలు వెంకటనాగ కోటేశ్వరరావు, సెక్రటరీ చక్క రవి, ట్రెజరర్ పచ్చిపులుసు సాయి సురేష్, క్లబ్ జిల్లా నాయకులు తొమ్మండ్రు సురేష్, క్లబ్ సభ్యులు పులిపాటి ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలోవాసవీ మాత

సత్తెనపల్లి: పట్టణంలోని మాచర్ల రోడ్‌లో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆదివారం అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. గోత్రనామాలతో అభిషేకాలు చేపట్టారు. తల్లి వాసవీ మాత .. కరుణించు అని వేడుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యల హాజరై అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సత్తెనపల్లిలో నగర సంకీర్తన



సత్తెనపల్లి: పట్టణంలోని నాలుగు బజార్లలో నగర సంకీర్తన బృందం ఆదివారం పర్యటించింది. దేవుడి ఫొటోను చేత పట్టుకొని కోలాట ప్రదర్శనగా పట్టణంలోని గీతా మందిరం నుంచి ఉదయం ఐదు గంటలకు బేడ బుడగ జంగాల కాలనీకి వెళ్లి అక్కడ లక్ష్మీతిరుపతమ్మ గుడి దగ్గర, అక్కడి నుంచి నాలుగు బజార్లు నగర సంకీర్తన చేశారు. ఈ బృందంలో 51 మంది సభ్యులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్టులో జై భారత్ విద్యార్థిని ప్రతిభ

క్రోసూరు: క్రోసూరులోని జై భారత్ స్కూల్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థిని పాలపర్తి గాయత్రి మ్యాథ్స్, ఫిజికల్ సైన్స్, బయాలజీ సబ్జెక్ట్స్‌పై నిర్వహించిన టాలెంట్ టెస్టులో ప్రథమ బహుమతి సాధించినట్లు ఆ పాఠశాల డైరెక్టర్ టి.జైనేంద్రరెడ్డి ఆదివారం తెలిపారు. ఇటీవల సత్తెనపల్లిలోని ఎస్.బి.జి విద్యా సంస్థలు నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ బహుమతి సాధించినట్లు తెలిపారు. ఈ మేరకు ఆ విద్యాసంస్థల చైర్మన్ మట్టా సుబ్రమణ్యం చేతుల మీదుగా రూ.15000 చెక్కు, మెమెంటో అందుకున్నట్లు చెప్పారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఘన విజయం సాధించినందుకు చాలా ఆనందంగా ఉందని జైనేంద్రరెడ్డి తెలిపారు.

చురుగ్గా ఎన్నికల ఏర్పాట్లు

- ఏర్పాట్లలో తలమునకలైన అధికార యంత్రాంగం
- నియోజకవర్గంలో 274 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- 2019 ఎన్నికల కంటే నాలుగు పోలింగ్ కేంద్రాల పెంపు



రెంటపాళ్ళలో ఒకే చోట ఆరు పోలింగ్ కేంద్రాలు ఉన్న స్కూల్ భవనం

సత్తెనపల్లి: సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్నాయి. వచ్చే నెల మొదటి వారంలో ఎన్నికల షెడ్యూలు వెలువడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలో ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను అధికార యంత్రాంగం జోరుగా చేస్తోంది. ఈ నియోజకవర్గం పూర్తిగా పల్నాడు జిల్లా ముఖద్వారంలో ఉన్న నేపథ్యంలో యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంది. ఇందులో భాగంగానే సత్తెనపల్లి ఆర్డీవో వి.మురళీ కృష్ణ నియోజకవర్గంలో పర్యటిస్తూ ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఎన్నికల విభాగం అధికారులు కూడా ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లపై దృష్టి పెట్టారు.

కట్టవారిపాలెం మొదటి పోలింగ్ కేంద్రం..

నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. మొత్తం నాలుగు మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో కలిపి 274 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సత్తెనపల్లి పట్టణంలో 45, సత్తెనపల్లి మండలంలో 75, ముప్పాళ్ళ మండలంలో 44, రాజుపాలెం మండలంలో 47, నకరికల్లు మండలంలో 63 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. సత్తెనపల్లి మండలం కట్టవారిపాలెం గ్రామం ఒకటవ పోలింగ్ కేంద్రంగా ఉంది. ఒకటి నుంచి 31 లక్కరాజుగార్లపాడు వరకు, 76 గండ్లూరు నుంచి 119 ధూళ్ళిపాళ్ల వరకు సత్తెనపల్లి మండలం, పట్టణంలోని అంబేడ్కర్ నగర్ ఎంపీపీఎస్ పాఠశాల 32వ పోలింగ్ కేంద్రం నుంచి నిర్మలా నగర్ ఎంపీపీఎస్ పాఠశాల 75 వరకు, 274 రంగా కాలనీ ఎంపీపీఎస్ పాఠశాల వరకు సత్తెనపల్లి పట్టణం, 120 రెడ్డిగూడెం నుంచి 166 ఇనిమెట్ల ఎంపీపీఎస్ పాఠశాల వరకు రాజుపాలెం మండలం, 167 త్రిపురాపురం నుంచి 229 చేజర్ల వరకు నకరికల్లు మండలం, 230 కుందురువారిపాలెం గోళ్ళపాడు శివారు నుంచి 273 ఇరుకుపాలెం వరకు ముప్పాళ్ళ మండలంకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

నియోజకవర్గంలో ఓటర్లు, పోలింగ్ కేంద్రాల వివరాలు...					
మండలం	పీఎస్‌లు	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
సత్తెనపల్లిటౌన్	45	22,852	24,455	06	47,313
సత్తెనపల్లి రూరల్	75	29,774	31,126	01	60,901
ముప్పాళ్ళ	44	17,333	18,090	01	35,424
రాజుపాలెం	47	20,551	21,449	04	42,004
నకరికల్లు	63	26,598	26,835	02	53,435
మొత్తం	274	1,17,108	1,21,955	14	2,39,077

పెరిగిన పోలింగ్ కేంద్రాలు..

నియోజకవర్గంలో గతంలో కంటే ప్రస్తుతం పోలింగ్ కేంద్రాలు పెరిగాయి. 2019లో జరిగిన సాధారణ ఎన్నికల్లో నియోజకవర్గ వ్యాప్తంగా 270 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుత ఎన్నికలకు 274 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగు పోలింగ్ కేంద్రాలు పెరిగాయి. ఈ నాలుగు పోలింగ్ కేంద్రాలు సత్తెనపల్లి పట్టణంలోనే పెరగటం విశేషం. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 1,500 ఓట్లకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. ఆ ప్రకారం అధికారులు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

మహిళా ఓటర్లు అధికం..

నియోజకవర్గంలో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. నియోజకవర్గంలో మొత్తం 2,39,077 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 1,17,108 మంది, మహిళలు 1,21,955 మంది, ఇతరులు 14 మంది ఉన్నారు. 4,847 మంది మహిళా ఓటర్లే అధికంగా ఉండటం విశేషం. సత్తెనపల్లి మండలంలో అత్యధికంగా 60,901 మంది, అత్యల్పంగా ముప్పాళ్ళ మండలంలో 35,424 మంది ఓటర్లు ఉన్నారు.

పకడ్బందీగా ఏర్పాట్లు..



నియోజకవర్గంలో ఎన్నికల ఏర్పాట్లను పకడ్బందీగా చేస్తున్నాం. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రక్రియ పూర్తయింది. ఓటరు తుది జాబితా కూడా ప్రకటించాం. ఎన్నికల షెడ్యూలు వెలువడిన వెంటనే కోడ్ అమల్లోకి వస్తుంది. ఎన్నికల కోడ్‌ను కూడా పకడ్బందీగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటాను. రాజకీయ పార్టీలు ఎన్నికలు సజావుగా నిర్వహించటానికి సహకరించాలి.

– వి.మురళీకృష్ణ, ఆర్డీఓ, సత్తెనపల్లి

కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలి

అమరావతి: దేశంలో కార్మిక హక్కులు కాలరాస్తూ, రైతాంగానికి ఇచ్చిన హామీలను విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టేందుకు రైతాంగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 16న నిర్వహిస్తున్న గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బైరాపట్నం రామకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి పెదకూరపాడు నియోజకవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. బైరాపట్నం రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్లో రూ.2 లక్షల కోట్లు కేటాయించి 200 రోజులకు పని దినాలు పెంచి ప్రతి కూలీకి రోజు 600 రూపాయలు వేతనం ఇవ్వాలన్నారు. విద్యుత్ చట్ట సవరణ బిల్లులను ఉపసంహరించాలని స్మార్ట్ మీటర్ల బిగింపును నిలిపివేయాలన్నారు. పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇచ్చి ప్రాజెక్టు వల్ల నష్టపోయిన నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. రైతాంగ ప్రయోజనాల అనుగుణంగా సమగ్ర పంట బీమా పథకాన్ని అమలు చేసి రైతాంగ హక్కుల పరిరక్షించాలన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఏరియా కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుతో అన్ని పంటలకు మద్దతు ధర చట్టం చేసి రైతులకు రుణమాఫీ చేయాలన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి అసంఘటిత కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలన్నారు. రైతు, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామీణ బంద్‌లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలన్నారు. యువజన కాంగ్రెస్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు గంటా గోపి, ఏఐటీయూసీ నాయకులు అగస్టీన్ సీపీఐ మండల కార్యదర్శి కారంపూడి చెన్నకేశవరావు, నాయకులు కె.యేసు, సీఐటీయూ నాయకులు నజీర్ మహమ్మద్ రఫీ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నందూరి వెంకటేశ్వరరాజు రత్నబాబు ఉదయ శంకర్‌లు మాట్లాడారు.

యువత క్రీడల్లో రాణించాలి

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు



ప్రథమ బహుమతి అందుకుంటున్న రామకృష్ణాపురం బాలుర గురుకుల విద్యార్థులు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: యువత క్రీడలపై ఆసక్తి పెంచుకొని రాణించాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని ప్రగతి పాఠశాల ఆవరణలో చరితారెడ్డి డిఫెన్స్ అండ్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వైఎస్సార్ గ్రామీణ కబడ్డీ మండల స్థాయి పోటీలను ఆయన ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. అనంతరం బహుమతి ప్రదానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యువతకు క్రీడలపై ఆసక్తిని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్రా' పేరుతో క్రీడా పోటీలను నిర్వహించి క్రీడాకారులకు ఉచితంగా పరికరాలు, క్రీడా దుస్తులు, అందజేసి ప్రోత్సహిస్తుందన్నారు. ఓటమిపాలైన క్రీడాకారులు నిరుత్సాహం చెందకుండా మంచి తర్ఫీదు పొంది భవిష్యత్తులో విజేతలుగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైఎస్సార్ గ్రామీణ మండల స్థాయి కబడ్డీ పోటీలకు మొత్తం 24 జట్లు హాజరయ్యాయి. వీరిలో ప్రథమ స్థానం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలుర గురుకుల పాఠశాల, రామకృష్ణాపురం, ద్వితీయ స్థానం సుగాలీ కాలనీ జెడ్పీ ఉన్నత పాఠశాల ఏ టీమ్, తృతీయ స్థానం నందిగామ జెడ్పీ ఉన్నత పాఠశాల, చతుర్థ స్థానం సుగాలీ కాలనీ జెడ్పీ ఉన్నత పాఠశాల బీ టీమ్ కైవసం చేసుకున్నాయి. ప్రథమ బహుమతిని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాయపాటి పురుషోత్తమరావు రూ.10 వేలు, ద్వితీయ బహుమతి 13,14 వార్డుల కౌన్సిలర్లు రాజ్యలక్ష్మిమల్లికార్జునరెడ్డి, శ్రీలతవెంకటేశ్వర్లు రూ.7 వేలు, తృతీయ బహుమతి 12వ వార్డు కౌన్సిలర్ కళ్యాణిమాధవ రూ.5 వేలు, చతుర్థ బహుమతి 1వ వార్డు కౌన్సిలర్ కోటేశ్వరరావు రూ.3 వేలు అందించారు. క్రీడాకారులకు వ్యవసాయ సలహా మండలి రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి భోజన వసతి ఏర్పాటు చేయగా వైఎస్సార్‌సీపీ పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గీతాహాసంతి షీల్డ్‌లను, ప్రగతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ మక్కెన అచ్చయ్య క్రీడాకారులకు టీ షర్టులను అందించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిలక జైపాల్, చరితారెడ్డి డిఫెన్స్ అండ్ స్పోర్ట్స్ అకాడమీ డైరెక్టర్ ఐ.వెంకటేశ్వరరెడ్డి, పీడీలు ఆరిక శ్రీ రామిరెడ్డి, సింగారెడ్డి అచ్చిరెడ్డి, షేక్ ఎండీ రియాజ్, పి.శ్రీనివాసరెడ్డి, డి.శ్రీనివాసరావు, రసూహుస్సేన్, రాజేశ్వరి, శివ గోవర్ధన, నరసింహారావు, షేక్ సుభాని, సత్యవతి, క్రీడాకారులు, పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన 50 బీసీ వడియరాజుల కుటుంబాలు



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అచ్చంపేట: అచ్చంపేటకు చెందిన 50కిపైగా బీసీ వడియరాజుల కుటుంబాల వారు టీడీపీ నుంచి ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సామాజిక న్యాయం వైఎస్సార్‌సీపీకే సాధ్యపడుతుందన్నారు. మంచి జరిగితేనే ఓటు వెయ్యమని చెప్పే దమ్ము ఒక్క జగన్‌మోహన్‌రెడ్డికి తప్ప ఎవరికైనా ఉందా అని ప్రశ్నించారు. అన్ని వర్గాలవారికి న్యాయం చేశారు కాబట్టే మళ్లీ గెలిపించాలని కోరుతున్నామన్నారు. పార్టీలో చేరిన వారిలో కొమిరి నూకారావు, అంకమ్మరావు, వీరబాబు, తమ్మిశెట్టి కుమారస్వామి, బత్తుల చిన్నోడు, కొమిరి నాగరాజు, నరసింహారావు, శ్రీనివాసరావు, వెంకట్రావు, బత్తుల శ్రీను, బత్తుల కోటేశ్వరరావు, సంపంగుల చిన్నయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, సంపంగుల రాంబాబు, బత్తుల అంజి, బత్తుల బాబు, బత్తుల సురేష్, కొమిరి రాంప్రసాద్, కొమిరి రామారావు, కొమిరి పెద్ద రామారావు, కొమిరి కొండ, గుంజి మస్తాన్‌వలి, సంపంగుల ఏసురత్నం, దేవళ్ల సురేష్, అచ్చి పుట్టారావు, శివరాత్రి సురేష్, శివరాత్రి శివగంగ, బత్తుల హరి, చల్లా అంజి, బత్తుల అంకమ్మరావు, కొమిరి కొండలు, బత్తుల మట్టి కోటేశ్వరరావు, బత్తుల రవి, ఒంటిపులి నరసింహారావు, పిట్టల మణి, పిట్టల మహేష్, హవ్వారి జయ్యన్న, చల్లా శివ, బత్తుల హనుమంతరావు, బండారి జాన్‌సైదా, బండారి రమణ, బూర్పు కోటేశవరరావు, బత్తుల గోపి, షేక్ మస్తాన్, గుంజి సాయికుమార్, వల్లెబోయిన సత్యనారాయణ, మడమల ప్రసాద్, పెద్దింటి శ్రీను, సంపంగుల వీరయ్య, కొమిరి సీతమ్మ, ఉసిరికాయల చిన్నోడు, ఉసిరిగాయల సాంబయ్య, ఉసిరిగాయల వెంకటేశ్వర్లు, కొత్తపల్లికి చెందిన తెలమేకల ఆంజనేయులు, కూకట్లపల్లి గోపి తదితరులున్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ కార్యదర్శి సాతర్ల శ్రీనివాసరావు, చల్లా శ్రీకాంత్ తదితరులున్నారు.

అభివృద్ధి, సంక్షేమం వైఎస్సార్ సీపీతోనే సాధ్యం

- పేదలకు, పెత్తందారులకు జరుగుతున్న పోరాటంలో జగనన్నదే విజయం
- నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ మహిళ నాయకురాలు బత్తుల విజయలక్ష్మి



పెదకూరపాడు: బడుగు, బలహీన, మైనార్టీ, పేద వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అందుకే పేద ప్రజలు ఆయన వెంటే ఉన్నారని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ మహిళ నాయకురాలు, బుస్సాపురం వైస్ సర్పంచ్ బత్తుల విజయలక్ష్మి అన్నారు. ఆదివారం ఆమె విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ టీడీపీ హయాంలో అన్యాయానికి గురైన బడుగులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ప్రతి కుటుంబాన్ని లబ్ధిపొందేలా సీఎం జగన్ పాలన సాగిందన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో బుస్సాపురం గ్రామం అభివృద్ధి చెందిందన్నారు. గతంలో గ్రామంలో 40 మందికి మాత్రమే పెన్షన్ అందేదని, నేడు 270 మందికి అందుతుందన్నారు. పొలాలకు వెళ్లే రహదారులను సైతం బాగుచేశామన్నారు. టీడీపీ పచ్చ ప్రతికలు తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నాయన్నారు. నేను బతికి ఉన్నంతా కాలం వైఎస్సార్‌సీపీలోనే ఉంటానన్నారు. బీసీలకు సముచిత స్థానం ఇచ్చిన నేత జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. నరసరావుపేట పార్లమెంట్, పెదకూరపాడు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ గెలుపుకు కృషి చేస్తామన్నారు. టీడీపీ నేతల అసత్య ఆరోపణలను ఖండించారు. వారి వెంట వడ్డెర సంఘ నేతలు పాల్గొన్నారు.

పెత్తందార్లపై యుద్ధానికి సిద్ధం కండి

- కార్యకర్తలకు, నాయకులకు ఎమ్మెల్యే శంకరరావు పిలుపు
- అచ్చంపేట, అమరావతిలో పార్టీ కార్యాలయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



అమరావతి మండల పార్టీ కార్యాలయాన్ని ప్రాంభిస్తున్న దృశ్యం



అచ్చంపేటలోని బైకు ర్యాలీలో బైకు నడుపుతున్న ఎమ్మెల్యే శంకరరావు

అమరావతి: వైఎస్సార్‌సీపీకి నిరంతరం వెన్నుదన్నుగా ఉండే పేదలందరూ పెత్తందార్లపై జరిగే యుద్ధానికి సిద్ధం కావాలని పెదకూరపాడు శాసనసభ్యుడు నంబూరు శంకరరావు అన్నారు. ఆదివారం స్థానిక గుంటూరు రోడ్డులో మండల వైఎస్సార్‌సీపీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి నవరత్నాలలో ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి చేకూర్చటమే లక్ష్యంగా ఐదేళ్లు పనిచేశామన్నారు. కార్యకర్తలు, నాయకులు ఐదేళ్లలో మనం ప్రజలకు అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించాలన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా వైఎస్సార్‌సీపీ గెలుపుకోసం పనిచేయాలన్నారు. గతంలో టీడీపీ మోసాలను, ప్రస్తుతం మన పార్టీ చేసిన మంచిని వివరించి ప్రజలను చైతన్యపరచటానికి బూత్‌కమిటీలు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు ఈ రెండు నెలలు నిరంతరం పనిచేయాలన్నారు. 30 ఏళ్ల నుంచి జరగని అభివృద్ధిని మనం ఐదేళ్లలో చేసి చూపించామన్నారు. ప్రజలంతా ఇలాగే సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా నన్ను మరొక్కసారి ఆశీర్వదించాలని కోరారు. తొలుత నరుకుళ్ళపాడు వాగు వద్ద నుంచి అమరావతి గాంధీ బొమ్మ సెంటరు వరకు ద్విచక్రవాహనాలతో కార్యకర్తలు, నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించి పార్టీ కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించి నంబూరు శంకరరావు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, జీడీసీసీ బ్యాంకు డైరెక్టర్ కోట హరిబాబు, క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, మాజీ ఎంపీపీ జ్వాలాలక్ష్మీనరసింహారావు, జెడ్పీటీసీ కరుణకుమారి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు షేక్ హుష్పీ, జేసీఎస్ అధ్యక్షుడు నాయుడు రాంబాబు, పార్టీ నాయకులు బాబురావు, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరెడ్డి, కరుణకుమార్, రోశిబాబు, గ్రామ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

వైకుంఠపురం వెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు

మండల పరిధిలోని వైకుంఠపురం వెంకటేశ్వరస్వామికి ఆదివారం ఉదయం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూజల అనంతరం ఎమ్మెల్యే దంపతులకు ఆశీర్వచనం చేసి శేషవస్త్రాన్ని అందజేశారు.

రెండు నెలలు పార్టీకోసం పనిచేయండి.. ఐదేళ్లు మీకోసం పనిచేస్తా

అచ్చంపేట: రానున్న రెండు నెలలు చాలా కీలకం.. ఈ రెండునెలలు మీరంతా పార్టీకోసం పనిచేయండి.. అమలు చేస్తున్న సంక్షేమాన్ని, చేసిన అభివృద్ధిని ఇంటింటికి తీసుకెళ్లండి.. మళ్లీ మన పార్టీ అధికారంలోకి రావడం ఖాయం.. ఐదేళ్లు నేను మీకోసం పనిచేస్తానని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అచ్చంపేటలో ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ముందుగా మూడు వేల మంది కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే బైక్ నడిపి కార్యకర్తలను ఉత్సాహపరిచారు. మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్య చేత పార్టీ కార్యాలయానికి రిబ్బన్ కట్ చేయించారు. వేద పండితుల ఆశీర్వచనాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. మళ్లీ జగన్ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, మరొక్కసారి జగన్‌కు అవకాశం ఇవ్వాలని తెలియజేయాలన్నారు. ఈసారి అధికారంలోకి రాగానే పులిచింతల బ్యాక్ వాటర్ నుంచి అచ్చంపేట, క్రోసూరు, బెల్లంకొండ మండలాలకు సాగునీటిని సరఫరా చేస్తామన్నారు. మాదిపాడు వద్ద కృష్ణానదిపై బ్రిడ్జిని పూర్తి చేస్తామన్నారు. ఎన్నికలలోపే అమరావతి నుంచి బెల్లంకొండ వరకు ట్రిబుల్ రోడ్డును పూర్తి చేస్తామన్నారు. యువతకు ఉపాధినిచ్చేందుకు పరిశ్రమలు స్థాపిస్తామన్నారు. ఇవన్నీ ప్రజలకు చేరవేసే బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండాను మళ్లీ ఎగురవేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య, ఎంపీపీ భూక్యా రజనీకృష్ణా నాయక్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ సీహెచ్ ఎస్సార్కే సాయిరెడ్డి, నాయకులు గంగాధర్‌రెడ్డి, శివ, వైస్ ఎంపీపీ గంగసానిబాబు, సర్పంచ్ కంబాల వీరబాబు, ఉప సర్పంచ్ షేక్ జాని, వ్యవసాయ యూనివర్సిటీ మాజీ డైరెక్టర్ నెల్లూరి చంద్రబాబు, లిడ్‌క్యాప్ డైరెక్టర్ ఎక్కిరాల మురళి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి సాతర్ల శ్రీనివాసరావు, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ అంబటి నారాయణ, సొసైటీ అధ్యక్షులు రామిశెట్టి రంగయ్య, మాజీ సర్పంచ్‌లు తుమ్మా చిన్నపరెడ్డి, టీవీఎస్ మల్లిఖార్జునరావు, సొసైటీ మాజీ చైర్మన్ ఆర్ చిన్న యల్లమందయ్య, మైనారిటీ నాయకులు సైదా, జాని, వీరాంజనేయులు వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనారోగ్యంతో రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ మృతి



పెద్ద సౌందర్యరావు పార్థివ దేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: పట్టణంలోని 8వ వార్డుకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు, రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ గుజ్జర్లపూడి పెద్ద సౌందర్యరావు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పట్టణంలోని 8వ వార్డులో వారి నివాసానికి వెళ్లి పెద్ద సౌందర్యరావు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబూరావు, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిలకా జైపాల్, నాయకులు రేపూడి రవితేజ, చుక్కా మోషే, నాగేశ్వరరావు, నాగేశ్వరరావు, మార్తాల నాగేశ్వరరావు, జడా ప్రసాద్, నాయకులు ఉన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట



వెంకటేశ్వరస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ కన్వీనర్ భవనం, కమిటీ సభ్యులు



వేలాది మంది భక్తుల నడుమ ధ్వజస్తంభ ప్రతిష్ట

నకరికల్లు: స్థానిక అలివేలుమంగ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవం ఆదివారం కన్నుల పండుగగా జరిగింది. గోవింద నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారు మోగింది. వేద పండితుల ఆధ్వర్యంలో విశేష పూజలు చేశారు. స్వామివారికి విశేష ద్రవ్యాల తో అభిషేకాలు చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, పలు పార్టీల నాయకులు ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ ప్రథమ అర్చకులు తుంగతుర్తి కృష్ణమూర్తిశాస్త్రి ఆధ్వర్యంలో దాతలను, పండితులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

అమరావతి: నేడు అమరావతి గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ అశోక్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అమరావతి గ్రామంలోని విద్యుత్ వినియోగదారులందరూ సహకరించాలని కోరారు.